This Booklet contains **20** printed pages.
इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।

# AK14I

**Test Booklet No.**
**परीक्षा पुस्तिका संख्या**

## PAPER—I / प्रश्न-पत्र—I

## TELUGU LANGUAGE SUPPLEMENT / तेलुगु भाषा परिशिष्ट

## PART—IV & V / भाग—IV & V

**Test Booklet Code**
**परीक्षा पुस्तिका संकेत**

# K

Do not open this Test Booklet until you are asked to do so.
इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।
Read carefully the Instructions on the Back Cover (Pages 19 & 20) of this Test Booklet.
इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ 19 व 20) पर दिए गए निर्देशों को ध्यान से पढ़ें।
**For Instructions in Telugu see Page 2 of this Booklet.**
**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका का पृष्ठ 2 देखें।**

### *Instructions for Candidates :*

1. This booklet is a supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part—IV (Language—I) **OR** Part—V (Language—II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts—I, II, III from the Main Test Booklet and Parts—IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part—IV and Part—V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Blue/Black Ballpoint Pen only** for writing particulars on this page/marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **K**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **Two** Parts—IV and V, consisting of **60** Objective-type Questions and each carrying 1 mark :
   Part-IV : Language-I (Telugu) (Q. Nos. 91-120)
   Part-V : Language-II (Telugu) (Q. Nos. 121-150)
7. Part-IV contains 30 questions for Language-I and Part-V contains 30 questions for Language-II. In this Test Booklet, only questions pertaining to Telugu Language have been given. **In case the language(s) you have opted for as Language-I and/or Language-II is a language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that Language. The languages being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part-V (Language-II) in a language other than the one chosen as Language-I (in Part-IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

### *परीक्षार्थियों के लिए निर्देश :*

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका की एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो या तो भाग—IV (भाषा—I) या भाग—V (भाषा—II) तेलुगु भाषा में देना चाहते हैं, लेकिन दोनों नहीं।
2. परीक्षार्थी भाग—I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग—IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेज़ी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग—IV व भाग—V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर-पत्र पर निशान लगाने के लिए केवल **नीले/काले बॉलपॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत K** है। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट पुस्तिका का संकेत, उत्तर-पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग—IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं तथा प्रत्येक 1 अंक का है :
   भाग—IV : भाषा—I (तेलुगु) (प्रश्न सं० 91–120)
   भाग—V : भाषा—II (तेलुगु) (प्रश्न सं० 121–150)
7. भाग—IV में भाषा—I के लिए 30 प्रश्न और भाग—V में भाषा—II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से सम्बन्धित प्रश्न दिए गए हैं। **यदि भाषा—I और/या भाषा—II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है/हैं, तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लें। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग—V (भाषा—II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा—I (भाग—IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ़ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर-पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

Name of the Candidate (in Capitals) : ______________________
परीक्षार्थी का नाम (बड़े अक्षरों में)

Roll Number (in figures) : ______________________
अनुक्रमांक (अंकों में)
(in words) : ______________________
(शब्दों में)

Centre of Examination (in Capitals) : ______________________
परीक्षा-केन्द्र (बड़े अक्षरों में)

Candidate's Signature : ______________________
परीक्षार्थी के हस्ताक्षर

Invigilator's Signature : ______________________
निरीक्षक के हस्ताक्षर

Facsimile signature stamp of Centre Superintendent ______________________

**18-I**

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు.

# AK14I

పరీక్ష పుస్తక సంకేతం

**K**

ప్రశ్న పత్రం—I

## తెలుగు భాష సప్లిమెంట్

## భాగము IV మరియు V

మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవ వద్దు.

ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ **19** మరియు **20**)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.

పరీక్షార్థులకు సూచనలు :

1. ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండింటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.
2. పరీక్షార్థి భాగము I, II, IIIలకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.
3. ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.
4. ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నీలం/నలుపు రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.
5. ఈ భాష పుస్తక సంకేతం **K.** జవాబు పత్రాలలో సైడ్-2 పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్పు చేయించు కొనడం తప్పనిసరి.
6. ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (ఆబ్జెక్టివ్ టైప్) 60 ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించడమైనది:

   భాగం—IV : భాష—I (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

   భాగం—V : భాష—II (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)
7. భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.
8. పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలను (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాష IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.
9. చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.
10. జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి క్రమ సంఖ్య (అంకెలలో) : ______________________

(అక్షరాలలో) : ______________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ______________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) : ______________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ______________

Facsimile signature stamp of Centre Superintendent ______________________

పరీక్షార్థి తెలుగును భాష—Iగా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

## భాగము IV : భాష I

## తెలుగు

సూచనలు : క్రింద యివ్వబడిన పద్యము చదివి సరియైన సమాధానములను ఎన్నుకోండి **(91 – 96)** :

తివిరి ఇసుమున తైలంబు దీయవచ్చు
దవిలి మృగ తృష్ణలో నీరు ద్రావవచ్చు
తిరిగి కుందేటి కొమ్ము సాధించవచ్చు
చేరి మూర్ఖుని మనసు రంజింపరాదు

**91.** ఇసుమున తీయగలిగేది?

(1) నూనె

(2) నీరు

(3) బొగ్గు

(4) బంగారం

**92.** నీరు ఎక్కడ త్రాగవచ్చు?

(1) నిండు బావిలో

(2) ఎండ మావిలో

(3) ఉప్పు నీటి సముద్రంలో

(4) ఎండు బావిలో

**93.** దీని కొమ్మును కూడ సాధించవచ్చునట!

(1) కుందేలు

(2) గుర్రపు కొమ్ము

(3) తాబేలు

(4) కుంటి తేలు

**94.** మూర్ఖుని మనస్సును చేయలేనిది?

(1) నిద్రింప జేయటం

(2) బాధింప జేయటం

(3) సంతోషింప జేయటం

(4) రమింప జేయటం

**95.** రంజింప చేయటం అంటే –

(1) దుఃఖ పెట్టడం

(2) ప్రశంశించడం

(3) ఆనందం కలిగించడం

(4) బాధ కలిగించడం

**96.** మూర్ఖునిలో కనిపించే లక్షణం –

(1) అహేతుకత

(2) నిర్లిప్తత

(3) తార్కికత

(4) మర్యాద

సూచనలు : సరియైన సమాధానములు వ్రాయండి **(97–111)** :

**97.** చిన్న పేరాగ్రాఫ్‌లో కొన్ని పదాలను వదిలి విద్యార్థులను వాటిని సరియైన పదాలతో తమ అధ్యయనం సామర్థ్యం ద్వారా, విశ్లేషణ సామర్థ్యం ద్వారా పూరించమని చెప్పే అభ్యాసము ఎందుకోసం?

(1) క్రొత్త పదాలు ఉపయోగించటం

(2) సంక్షిప్తీకరించేందుకు

(3) పదాల ఉచ్చారణ కోసం

(4) అవగాహన కోసం

**98.** ఈ క్రింది వానిలో ఏది అధ్యయన అవగాహనకు సంబంధించిన ప్రశ్న?

(1) నోబెల్ బహుమతి పొందిన భారతీయ కవి ఎవరు? అని అడగటం

(2) కిరణ్ దేశాయ్ వ్రాసిన మరియొక పుస్తకం మీరు చదివారా?

(3) "పరిహరించు" అనే పదాన్ని మీ సొంత వాక్యంలో వ్రాయుమని అడగటం

(4) "పురస్కారం" అనే పదానికి సంబంధించిన ఉచ్చారణను సరిచూడమని చెప్పటం

**99.** అర్థవంతంగా రాసేందుకు పిల్లలు రంగు బలపాలతో గీతలు గీయడం సున్నాలు గీయడం మొదలయిన మౌలిక రూపాల ద్వారా రూపొందించుకొనే సామర్థ్యాన్ని ................ సామర్థ్యం అంటారు.

(1) ఉద్వేగ సామర్థ్యం

(2) ఉనికి సంబంధిత సామర్థ్యం

(3) జ్ఞానగ్రహణ సామర్థ్యం

(4) యాంత్రిక (Motor)

**100.** స్నేహపూర్వక లేఖలు వ్రాయటంలో విద్యార్థులు తప్పకుండా పరిగణలోనికి తీసుకోవలసిన లక్షణాలు?

(1) ఇతరులకు స్పష్టంగా ఉండేటట్లు చూడటం, సంక్షిప్త పదాలు ఉపయోగించటం, స్పష్టమైన రూపంలో ఉంచటం

(2) వ్యక్తిగతంగా, ఎటువంటి రూపం లేకుండా రాయటం

(3) ఒక నిర్దుష్ట రూపం, వైయక్తిక స్పర్శ, సంక్షిప్త పదప్రయోగం

(4) వ్యక్తిగతం కాకుండా చూడటం, సరియైన రూపంలో రాయటం

**101.** ఒక భాషను నేర్చుకొనేటప్పుడు ఆ భాషకు ఉండే ప్రత్యేక ఉచ్చారణా లక్షణం వల్ల విద్యార్థులు తరచుగా ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతుంటారు. ఈ సమస్యను అధిగమించే ఒక మార్గం

(1) తరగతిగదిలో మౌఖిక సంప్రదింపులు అనివార్యం చేసే క్రీడలు లాంటి అభ్యాసాలు యివ్వడం

(2) ఒక నిపుణుడి ద్వారా ప్రత్యేకమైన ఉచ్చారణా చికిత్స చేయించడం

(3) తప్పులు జరిగినప్పుడల్లా వాటిని సరిదిద్దటం

(4) విద్యార్థులు తరగతిగదిలో పెద్దగా చదవటం

**102.** ఇవాళ నేను తరగతి గదిలో ఒక కవిత చదువుతాను. చదివే క్రమంలో అక్కడక్కడ కొన్ని పదాలను, పదబంధాలను వదిలి వేస్తాను. విద్యార్థులు వాటిని ఊహించి చెప్పాలి. ఆ తరువాత నేను తిరిగి పూర్తి పాఠాన్ని చదివినప్పుడు విద్యార్థులు తమ సమాధానాలు సరియైనవో కావో సరిచూచుకోవాలి. ఈ తరహా కార్యకలాపాన్ని సమాచార ..... కార్యకలాపము అంటారు.

(1) సరిదిద్దె

(2) ఖాళీ

(3) పంపిణీ

(4) మారకపు

**103.** పిల్లలు సులభంగా భాషా జ్ఞానాన్ని యితరుల కంటే సులభంగా గ్రహించే వయస్సు

(1) 8 సం.ల వయస్సుకు ముందు

(2) 8 సం.ల వయస్సు తరువాత

(3) 10 సం.ల వయస్సు కంటే ముందు

(4) 13 సం.ల వయస్సు తరువాత

**104.** విద్యార్థులకు మరింత లోతైన మరింత ఎక్కువ సమాచారాన్ని ఎక్కువ ఖర్చు కాకుండా అందించే మాధ్యమం ఏది?

(1) యాంత్రిక మాధ్యమం (Electronic)

(2) ప్రత్యక్ష ప్రదర్శన/వివరణ

(3) ఓవర్‌హెడ్ ప్రొజెక్టర్, ట్రాన్స్‌పరెన్సీస్/స్లైడ్‌లు

(4) కాగితాలు

**105.** బహుళ భాషా తరగతిలో విద్యార్థులు ఒకే భాషను నేర్చుకోవటం అనేది –

(1) విద్యార్థులు ఒకే తరహా భావలు మాట్లాడటానికి అప్పుడప్పుడు ఒకేదగ్గర కూర్చోండ బెట్టటం ద్వారా ఎక్కువ నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది

(2) లక్ష్య భాషను నేర్పే ఉద్దేశ్యంతో యితర భాషలపై దృష్టి పెట్టకుండా చేస్తుంది

(3) తరగతి గదిని, ఎటువంటి సమాచార పంపిణి జరగకపోవటం వలన నిరుత్సాహంగా మార్చుతుంది

(4) ఉచ్చారణా సంబంధించిన విషయాలలో ఉండే విభిన్నతలను చర్చించటానికి వ్యాకరణ సంబంధిత నిర్మాణాలను చర్చించటానికి అవగాహన కల్పించి, తద్వారా అవగాహన కల్పించుకోవటానికి తద్వారా లక్ష్య భాషను ఉపయోగించటానికి దోహదపడుతుంది

**106.** ఒక విద్యార్థి ఒక ద్వితీయ/విదేశీ భాషపై పట్టును సంపాదించుకొనే స్థాయిని భాషా మార్పు (Language transfer) ప్రభావితం చేస్తుంది. ఈ స్థితిని ఉపాధ్యాయుడు ఈ క్రింది చర్య ద్వారా సరిచేయవచ్చు.

(1) ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మరిన్ని సమిష్టి తరగతులను నిర్వహించటం ద్వారా, చర్చలను ప్రోత్సహించటం ద్వారా

(2) వేరొక భాష నేర్చుకోవటంలో విద్యార్థులు ఎదుర్కొనే యిబ్బందులను విశ్లేషించుటకు అప్పుడప్పుడు పరీక్షలు నిర్వహించటం

(3) క్రమంగా కఠినమైన వాచకాలను తీవ్రంగా చదివే తరగతుల నిర్వహణ ద్వారా

(4) L2 లో గట్టి జ్ఞాన గ్రహణ పునాదిని బలోపేతం చేసే లక్ష్యంతో L1 లోని సాధారణ భాషా నైపుణ్యాలను బలపర్చే లక్ష్యంతో కార్యాచరణను రూపొందించడం ద్వారా

**107.** మిశ్రమ సామర్థ్యాలు కలిగిన విద్యార్థులున్న తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఈ క్రింది విషయాన్ని <u>పరిగణలోనికి</u> తీసుకోవాలి

(1) ఇంటిదగ్గర విద్యార్థులు తమకిచ్చిన అభ్యాసాలను పూర్తి చేసేందుకు సహకరించేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించటం

(2) విద్యార్థులు అందరు కలిసి చర్చించేందుకు, సామాజిక సామర్థ్యాలను పెంపొందించేందుకు పెద్ద - బృందాల - కార్యకలాపాలలో పాల్గొనేందుకు విద్యార్థులకు చిన్న చిన్న ప్రాజెక్టులు అప్పగించడం

(3) ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరై తమ సామర్థ్యాన్ని పెంచుకొని యితరులతో పాటుగా చదవగలగుతున్నారా లేదా అనే విషయాన్ని

(4) అప్పుడప్పుడు విద్యార్థుల సమస్యలను అర్థం చేసుకొనేందుకు మానసిక వైద్యుడ్ని తరగతి ఉపాధ్యాయులను సంప్రదించటం

**108.** పాఠ్య పుస్తకాల ప్రశ్నలు కొన్ని సందర్భాలలో తక్కువ స్థాయిలోను లేక కేవలం వాస్తవాధారితంగా వుండే అవకాశం వుంటుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఈ క్రింది వాటిలో ఒక పని చేయవచ్చు

(1) పాఠ్యపుస్తకాన్ని అరుదుగా వాడటం

(2) ఎక్కువ సాహిత్య సంబంధించిన అధ్యాయాన్ని సూచించడం

(3) సృజనాత్మక ఆలోచనలను పెంపొందించే, సమస్యలను పరిష్కరించే అభ్యాసాలను యివ్వడం

(4) జ్ఞాన అంశానికి సంబంధించిన పాఠ్యాంశాన్ని రూపొందించుట

**109.** విదేశ భాషలు నేర్చుకొనేవాళ్ళు ఒక లిఖిత వాచకాన్ని, అక్షరక్రమం (Spelling) కారణంగా మౌఖిక వ్యాఖ్యానం చేయటంలో యిబ్బందిని ఈ క్రింది చర్య ద్వారా అధిగమించవచ్చు

(1) అక్షర క్రమాన్ని, ఉచ్చరణను పైకి పెద్దగా చదవడం ద్వారా

(2) చదువుతున్నప్పుడు సరియైన ఉచ్చారణను వింటూ దానిని తిరిగి పెద్దగా ఉచ్చరించటం ద్వారా

(3) ఉపాధ్యాయుని ఉచ్చారణని అనుకరించడం ద్వారా

(4) "సమస్యాత్మకమైన" పదాన్ని తమకు తాముగా అభ్యసించటం

**110.** ఒక తరగతి గదిలో, ప్రత్యేక సామర్థ్యం కలిగిన విద్యార్థులను ఆత్మస్థైర్యాన్ని, ఆత్మగౌరవాన్ని, విజయాన్ని ఈ క్రింది పద్ధతి ద్వారా అభివృద్ధి చేయవచ్చు

(1) విద్యార్థుల ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు అర్హత కలిగిన ఉపాధ్యాయులను మాత్రమే నియమించడం

(2) ఆ విద్యార్థులందరిని ఒక చోట చేర్చి వాళ్ళు తమ పాఠశాలలోని మిగతా వాళ్ళతో కలవకుండా చేయడం

(3) వివిధ రకాల అధ్యయన వాచకాలను అందించడం ద్వారా

(4) పరస్పరం నేర్చుకొనే (Co-operative learning) అవకాశాన్ని కలిసి చర్చించుకొనే సందర్భాలను కల్పించడం ద్వారా

**111.** సాంప్రదాయ భాషా తరగతిగది అనేది ఉపాధ్యాయ కేంద్రిత తరగతిగది, ఆధునిక తరగతిగది అనేది విద్యార్థి కేంద్రిత తరగతిగది. ఇందులో మొదటి దానికున్న ఒక లక్షణం

(1) విద్యార్థులు ప్రత్యేకంగా రూపొందించిన భాషా సంబంధిత అభ్యాసాలను నేర్చుకొనే క్రమానికి ఉపాధ్యాయుడు సహకరిస్తూ, నిర్వహిస్తుంటాడు

(2) ఉపాధ్యాయుడు మౌఖిక లిఖిత భాషల నమూనాలను అందిస్తూ వుంటాడు. విద్యార్థులు అతనిని/ఆమెని అనుసరిస్తారు

(3) నేర్చుకొనే అంశానికి బాధ్యుడు ఉపాధ్యాయుడు, విద్యార్థి అధ్యయనానికి సంబంధించిన ప్రతిపుష్టి (Feed back) అతనే యిస్తాడు

(4) విద్యార్థులు తరగతిగది వెలుపల విషయాలు నేర్చుకొని అప్పుడప్పుడు లిఖిత పరీక్షలు వ్రాస్తారు

సూచనలు : క్రింద యివ్వబడిన పేరాను చదివి సరియైన సమాధానములను ఎన్నుకొనండి **(112–120)** :

ఆంధ్ర వ్యాకరణ చరిత్రలో చిన్నయ్యసూరి కున్న స్థానం అపరిహరణీయం. తెలుగు సూత్రాలు అనగానే సూరి జ్ఞప్తికి రాకమానడు. ఆయన చూపు నిశితం. వాక్కు గంభీరము. తెలుగు భాషాసమిష్టికి దిఙ్మాత్రంగానైనా లక్షణం సమకూర్చాలని ఆయన ప్రయత్నం. "శ్రేయః ప్రమేయ విజ్ఞాన" మన్న తలంపుతో ఆయన లభ్యమయినంతవరకు లక్ష్య గ్రంథాలను పరిశీలించి ఆంధ్రశబ్దశాసనం, శబ్దలక్షణసంగ్రహం, పద్యాంధ్రవ్యాకరణం, సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణం, బాలవ్యాకరణం రచించాడు. ఆయన జీవిత కాలంలోనే శబ్ద లక్షణసంగ్రహం (1853), బాలవ్యాకరణం (1858) ముద్రితాలయ్యాయి.

సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణాన్ని సూరి పూర్తిచేయలేదని 1865 డిశంబరు నెల సుజనరంజనీ పత్రికలో బహుజనపల్లి సీతారామాచార్యులవారు మున్నైనవారు వ్రాశారు. ఆంధ్రశబ్దశాసనం సంగతి వారు ప్రస్తావించలేదు. అయినా వారు వినికిడిని బట్టి అలా వ్రాశారేమోనని శంకించవలసివస్తున్నది. సమగ్రముని తాము పేర్కొన్న శబ్దలక్షణసంగ్రహాన్ని గూడ వారు చూచినట్లు కనబడదు. చూచివుంటే ప్రౌఢ వ్యాకరణంలోని సర్వనామాదులు ప్రక్రియ మరొక తీరుగా వుండేది.

ఏది ఎలా ఉన్నా శబ్దలక్షణసంగ్రహం 1902లో ద్వితీయ ముద్రణ పొందింది. 1931లో ఆంధ్రసాహిత్యపరిషత్తువారు తొలిసారిగా "సూత్రాంధ్ర వ్యాకరణములు" అన్న పేర చిన్నయసూరి సంస్కృత సూత్రాంధ్ర వ్యాకరణం, ఆంధ్రశబ్దశాసనం, పద్యాంధ్రవ్యాకరణం చేర్చి ఒక సంపుటి ప్రకటించారు.

విశ్వవిద్యాలయాలలో బాలవ్యాకరణానికి పఠనపాఠనాలు ఏర్పడి ప్రాముఖ్యం ఏర్పడింది. ఇంతవరకూ పేర్కొనదగిన వ్యాఖ్యలు అయిదు వచ్చాయి. ఆంధ్ర కావ్యాల ముద్రిత పాఠాలు కొంత మారాయి. వీటిని బట్టి బాల వ్యాకరణ ప్రశస్తి ప్రభావా లెట్టివో ఊహించుకోవచ్చును.

నిజానికి బాలవ్యాకరణ హృదయం అర్థం చేసుకోవాలంటే సూరి వ్యాకృతి రచనల పౌర్వాపర్య పరిశీలనం ముఖ్యం. ఈ విషయం విమర్శకులుగాని, వ్యాఖ్యాతలుగాని అంతగా పట్టించుకొన్నట్లు కనబడదు. కాకపోతే ఒకరు సంస్కృత సూత్రాంధ్రవ్యాకరణం సూరిగారి మొదట రచననీ, చజలదంత్యతాలవ్యతానిర్దేశమూ "ముచ్చటలు" అన్న రూపం సాధించుకొనకపోవటం ఆంధ్రశబ్దశాసనపుటనంతర రచితత్వాన్ని చాటుతున్నదని అన్నారు. ఇంకొకరు సూరి మొదట సంస్కృతసూత్రాంధ్రవ్యాకరణం, తరువాత ఆంధ్ర శబ్దశాసనం, ఆ తరువాత పద్యాంధ్రవ్యాకరణం, ఆ మీద శబ్దలక్షణ సంగ్రహం, కడపట బాలవ్యాకరణం వ్రాసినట్లు పేర్కొన్నారు. వేరొకరు అది సరికాదు. పద్యాంధ్రవ్యాకరణం 1840 నాటి రచన, సంస్కృత సూత్రాంధ్రవ్యాకరణం 1842 నాటిది, ఆంధ్రశబ్దశాసనం 1844 నాటి కృతి, శబ్దలక్షణసంగ్రహం నాల్గవ రచన.

**112.** తెలుగు సూత్రాలు అనగానే మొదటగా గుర్తుకు వచ్చే పేరు ...............

(1) ఆంధ్ర వ్యాకరణము

(2) ఆంధ్ర శబ్దశాసనం

(3) చిన్నయ్యసూరి

(4) సీతారామాచార్యులు

**113.** ఈ క్రింది వాటిలో ఒకటి చిన్నయ్య సూరి రచన కాదు

(1) శబ్ద లక్షణ సంగ్రహం

(2) ఆంధ్ర మహాభారతం

(3) బాల వ్యాకరణం

(4) ఆంధ్ర శబ్దశాసనం

**114.** చిన్నయ్య సూరి సంస్కృతాంధ్ర వ్యాకరణాన్ని పూర్తి చేయలేదని అన్నది:

(1) బహుజనపల్లి సీతారామాచార్యులు

(2) విశ్వనాథ సత్యనారాయణ

(3) భూదరాజు రాధకృష్ణ

(4) దనికొండ హనుమంతరావు

115. శబ్దలక్షణ సంగ్రహం ద్వితీయ ముద్రణ పొందిన సంవత్సరము

(1) 1908

(2) 1902

(3) 1904

(4) 1906

116. బాలవ్యాకరణానికి వచ్చిన వ్యాఖ్యలలో పేర్కొనదగిన వాటి సంఖ్య

(1) ఏడు

(2) ఆరు

(3) తొమ్మిది

(4) ఐదు

117. చిన్నయ్య సూరి బాల వ్యాకరణం హృదయాన్ని అర్థం చేసుకోవటానికి అవసరమైనది

(1) హృదయ పరిశీలన

(2) వ్యాకృతి రచనల పౌర్వాపర్య పరిశీలన

(3) ఆత్మ పరిశీలన

(4) అనుశీలన

118. బాల వ్యాకరణం ముద్రణ పొందిన సంవత్సరము

(1) 1902

(2) 1931

(3) 1858

(4) 1853

119. బాలవ్యాకరణానికి పఠనపాఠనాలు ఏర్పడటం వలన జరిగిన మార్పు

(1) వ్యాఖ్యానాలు వెలువడటం

(2) ప్రామాణికత ఏర్పడటం

(3) సమీక్షలు రావటం

(4) ముద్రణలు జరపటం

120. అపరిహరణీయం

(1) పరిష్కరించదగినది

(2) పరిష్కరణ లేనిది

(3) పరిహరింపదగినది

(4) పరిహరింపలేనిది

పరీక్షార్థి తెలుగును భాష—IIగా ఎంపిక చేసుకొని ఉన్నట్లయితే వారు మాత్రమే ఈ భాగములోని ప్రశ్నలకు సమాధానములు వ్రాయవలెను.

## భాగము V : భాష II

### తెలుగు

సూచన : ఈ క్రింది విషయాన్ని చదివి ప్రశ్నలకు సరియైన సమాధానాలు యివ్వండి **(121–126)** :

నిజానికి బ్రిటిషు వలసపాలనలో వచ్చిన సామాజిక సాంస్కృతిక పరిణామాలు వ్యావహారిక భాషా ఉద్యమాన్ని అనివార్యం చేశాయి. బ్రిటిషు పాలనా వ్యవస్థలో ఉద్యోగులుగా వచ్చి తెలుగు భాషా సాహిత్యాలపై కృషి చేయటం ప్రారంభించిన కాంప్‌బెల్, సి.పి.బ్రౌన్ మొదలైన వాళ్ళు కావ్యభాషకు, వ్యావహారిక భాషకు మధ్యవున్న అంతరువులను గుర్తించారు. దానికితోడు బ్రిటిషు విద్యా విధానంలో సామాజిక రాజకీయాది శాస్త్ర విషయాలు, వైజ్ఞానిక విషయాలు అధ్యయనాంశాలు అయిన క్రమంలో పాఠ్యగ్రంథాల రచనకు సాహిత్యేతర రచనా భాష అవసరం ప్రాధాన్యతను సంతరించుకొన్నది. ఈ నేపథ్యంలో 1819లో దేశీయ పాఠశాలలో ప్రాథమిక తరగతులకు వాచక పుస్తకాలు కూర్చటానికి 'దేశభాషా గ్రంథకరణ సభ' ఏర్పడింది. అరసున్న వదిలివెయ్యటం, సంధి చేయకపోవటం, అన్యదేశీయాల ప్రయోగం మొదలైన వాటితో కావ్యరచనా భాషకు భిన్నమైన వచనభాష రూపొందింది. దీనిని ఎదుర్కొనటానికి దేశీయ పండితుల ప్రతినిధిగా చిన్నయసూరి 1853లో బాలవ్యాకరణం రచించి దానికి లక్ష్యభూతంగా 'నీతిచంద్రిక' రచించాడు. అది పాఠ్యాంశం కూడా అయి గ్రాంథిక భాషకు ప్రచారం తెచ్చింది. ఈ పరిస్థితులలో 1862 సామినేని ముద్దు నరసింహం 'హితసూచని' అనే సామాజిక నైతిక ప్రబోధ వచన రచనను వాడుక భాషలో వ్రాసి వ్యావహారిక శైలికి అనుకూలమైన అభిప్రాయాలను పీఠికలో ప్రకటించాడు.

**121.** "దేశ భాష గ్రంథకరణ" ఏర్పడిన సంవత్సరము

(1) 1819

(2) 1887

(3) 1853

(4) 1872

**122.** ఈ క్రింది వాటిలో ఒకటి వ్యవహారికా భాషోద్యమం తలెత్తటానికి కారకమైనది

(1) బ్రిటీష్ పరిపాలన

(2) సంఘ సంస్కరణలు

(3) వలసవాదము

(4) సామాజిక సాంస్కృతిక పరిణామాలు

**123.** కాంప్‌బెల్, సి.పి.బ్రౌన్ ఈ క్రింది విధంగా భావించారు

(1) కావ్యభాషకు, వ్యావహారిక భాషకు మధ్య తేడా యుందని

(2) రాజకీయాల స్పర్శ పెరిగిందని

(3) కావ్యాలలో వచనము ఎక్కువయింది

(4) సంస్కృత పదాలు అధికమయ్యాయని

**124.** వచన భాషలో ఈ క్రింది వాటిలో ఒక దానిని వదిలి వేయటం జరిగింది

(1) సంస్కృత పదాలను

(2) వ్యాకరణాన్ని

(3) కవిత్వాన్ని

(4) అరసున్నాను

**125.** చిన్నయ సూరి రచన "నీతిచంద్రిక" వెలువడిన సంవత్సరము

(1) 1862

(2) 1819

(3) పైన ప్రస్తావించబడలేదు

(4) 1853

**126.** సామినేని ముద్దు నరసింహం "హితసూచని" అనే రచనను ఏ లక్ష్యంతో చేశారు

(1) వ్యవహారికా భాష ప్రచారం కోసం

(2) నైతిక ప్రబోధం కోసం

(3) సంస్కృత భాష ప్రచారం కోసం

(4) వ్యావహారిక భాషను వ్యతిరేకించడం కోసం

సూచనలు : ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలు ఎన్నుకోండి **(127–141)** :

**127.** అధ్యయన పరీక్షలో ఈ క్రిందిదానికి మార్కులు ఏ విధంగా యిస్తారు?
ప్రశ్న: పులి అంతరించి పోయిన జంతువా?
జవాబు: 1. లేదు, అయితే అది అరుదైన జంతువు అయింది (1)
జవాబు: 2. పులి అంతరించిపోయే క్రమంలో యుంది (1)

(1) రెండవ సమాధానానికి అర మార్కు, మొదటి సమాధానానికి ఒక్క మార్కు

(2) మొదటి సమాధానానికి ఒక్క మార్కు, రెండవ సమాధానానికి ఒక్క మార్కు

(3) రెండవ సమాధానానికి ఒక్క మార్కు, మొదటి సమాధానానికి సున్నా మార్కులు

(4) మొదటి సమాధానానికి అర మార్కు, రెండవ సమాధానానికి ఒక్క మార్కు

**128.** విద్యార్థులకు ఒక వాచకాన్ని గురించిన సాధారణ అవగాహన ఏర్పరచి అది సందర్భోచితమైనదా, కాదా అనే విషయాన్ని నిర్ధారించడంలో ఉపకరించే అధ్యయన ఎత్తుగడ (Reading Strategy)

(1) ఊహించి చెప్పడం (Predicting)

(2) సంక్షిప్తీకరించడం (Summarising)

(3) దృష్టి పెట్టడం (Scanning)

(4) స్థూల పరిశీలన చేయడం (Skimming)

**129.** విద్యార్థులు "గొప్ప వాక్య మర్మం" అనే వ్యంగ్య నాటిక రాస్తారు. అందులో పరివాక్యాలలో నాలుగు పాత్రలను పరిచయం చేస్తారు. ప్రతి పాత్ర ఒక రకమైన వాక్యాన్ని ఉపయోగిస్తూ ఈ తరహా కార్యాచరణ విద్యార్థులకు ఈ క్రింది వాటిలో దేనికి సంబంధించిన ఆచరణను అందించుతుంది?

(1) అధ్యయనం తరువాత అభ్యాసాలను చేసేందుకు

(2) రాయటానికి ముందు జరిగే కార్యకలాపాలకు

(3) వ్యాకరణాన్ని అనువర్తింప చేసేందుకు

(4) పదాలను ఉపయోగించేందుకు

**130.** మూడవ తరగతి విద్యార్థులలో సృజనాత్మకత రచనా శక్తిని పెంపొందించేందుకు ఈ క్రింది వాటిలో అత్యంత సరియైన పద్ధతి

(1) బొమ్మలను ఉపయోగించి చర్చించడం

(2) విద్యార్థులకు యిష్టమైన దానిని వ్రాయనివ్వడం

(3) ఇవ్వబడిన అంశాన్ని గురించి విస్తృతమైన చర్చ చేయడం

(4) బోర్డు మీద స్థూలంగా వివరించడం

**131.** మీ తరగతి గదిలో చాలమంది విద్యార్థులు ఇంగ్లీషు మాట్లాడటానికి సిగ్గుపడుతున్నారు. ఈ సంశయాన్ని నుంచి బయట పడేందుకు వారికి మీరు ఏ విధంగా సహాయ పడుతారు?

(1) చిన్న చిన్న అంశాలు యిచ్చి విద్యార్థుల చేత తరగతి గదిలో మాట్లాడించడం

(2) మిగతావాళ్ళు మాట్లాడిన తరువాత మాట్లాడించడం

(3) వారికి లక్ష్య భాషలో వ్యక్తిగత శిక్షణ యివ్వడం

(4) విద్యార్థులు జతలుగాను, బృందాలుగాను తాము చెప్పదలచిన విషయాల గూర్చి వారి చేతే వ్రాయించి వాళ్ళ చేత అభ్యసింప జేయటం

**132.** వినికిడి నైపుణ్యాన్ని (Listening Skills) అభ్యసింప చేసేందుకు ఉపాధ్యాయుడు ఒక అభ్యాసాన్ని తయారు చేశారు. ఇందులో విద్యార్థులు ఒక రైల్వే ప్రకటనను వింటారు. ఆ తరువాత రైళ్ళ రాకపోకల పట్టికను నింపుతారు. ఈ సందర్భంలో విద్యార్థులు చేసే పని

(1) ఆడియో రికార్డింగ్ ఆధారిత పట్టికను పూర్తి చేయడం

(2) ఆ ప్రకటనను విద్యార్థులు పెద్దగా చదవడం

(3) నింపబడిన విషయాలతో ఉన్న పట్టికను వ్యాఖ్యానించడం

(4) ఒక లఘు చిత్రాన్ని వీక్షించడం

**133.** యుక్త వయస్సు తరువాత ఒక విదేశీయ భాషను నేర్చుకోవడంలో ఎదురయ్యే పరిస్థితి

(1) సాధారణంగా నేర్చుకోవడం జరుగుతుంది

(2) నేర్చుకోవడం కష్టతరము అవుతుంది

(3) ప్రావీణ్యం కోల్పోవుటం జరుగుతుంది

(4) గొప్ప ప్రావీణ్యం రావడం

**134.** "ఈ-లెర్నింగ్" అంటే

(1) దూరవిద్య

(2) సినిమా డాక్యుమెంటరీలు

(3) టెక్నాలజిని ఉపయోగించి నేర్చుకోవడం

(4) హార్డ్‌వేరును నేర్చుకోవడంలో సమైక్యపరచడం

**135.** ద్విభాష తరగతిగదిలో విద్యార్థులు లక్ష్య భాషకు సంబంధించిన విద్యాత్మిక మరియు మౌఖిక రూపాలను విడదీసి చూపేందుకు విద్యార్థులు చేయవలసింది

(1) లక్ష్య భాషలో వ్రాయబడిన పుస్తకాలను ఎక్కువగా చదవడం

(2) ఇంగ్లీషులో ఎక్కువగా రాయటం

(3) అందుకు సంబంధించిన ద్విభాష చిత్రాలను ఎక్కువగా చూడటం

(4) లక్ష్య భాషలో మాట్లాడటం

**136.** భాషా సామర్థ్యంలో వెనుకబడిన విద్యార్థులు తమ సహ విద్యార్థులతో సమానంగా తీసుకు రావటానికి రూపకల్పన చేసే బోధన పద్ధతిని యిలా అంటారు

(1) సంక్షిప్తీకరణ (summerisation)

(2) పునర్ రూపకల్పన (reformulation)

(3) పునః మధ్యవర్తిత్వం (remediation)

(4) పునరుచ్చరణ (revision)

**137.** విభిన్న సామర్థ్యాలు కలిగిన విద్యార్థులున్న తరగతి గదిలో అవసరమయ్యే పాఠ్య ప్రణాళికలో యిది వుండాలి

(1) కొంత కాలం విద్యార్థులను ఒకే తరహా బృందాల మధ్య యుంచుట

(2) వివిధ రకాల గ్రహణ సామర్థ్యాలు కలిగిన విద్యార్థుల మధ్య పరస్పర సంప్రదింపులకు ఎక్కువ అవకాశం కల్పించుట

(3) గణితం, భాషల మీద ఎక్కువ అధికరణ

(4) క్రీడల మీద, భాషల మీద కేంద్రీకరణ

**138.** విద్యార్థులకు నిర్దేశించిన తెలుగు పాఠ్యపుస్తకాలు ఈ క్రింది విషయాన్ని అందించాలి

(1) బోధనా పద్ధతుల క్రమాన్ని సూచించడం

(2) సమాచారాన్ని సమతూలనత చూపుటం

(3) పాఠ్యాంశాలను యూనిట్లుగా విభజించడం

(4) ఉపాధ్యాయులకు వివరణాత్మకమైన పాఠ్యాంశ ప్రణాళికలు యివ్వడం

**139.** భాషను నేర్చుకొనే క్రమంలో కొన్ని వ్యాకరణ సంబంధిత దోషాలు దొర్లడం సహజం అందువల్ల ఉపాధ్యాయుడు

(1) తప్పులు దొర్లినప్పుడల్లా విద్యార్థులను సరిదిద్దుతూ యితరుల తప్పుల నుంచి నేర్చుకొనే అవకాశాలు కల్పిస్తారు

(2) విద్యార్థులు చదివేటప్పుడు, మాట్లాడేటప్పుడు పరిశీలించి ఆ తరువాత వారు చేసే సాధారణ తప్పులను సవరిస్తారు

(3) విద్యార్థులను తప్పులు చేసేందుకు అనుమతి యిస్తారు

(4) ఉపాధ్యాయుడు వెనుకబడియున్న విద్యార్థులను వేరు చేసి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తారు

**140.** ఒక విదేశీ/మాతృభాష కానటువంటి ఉపాధ్యాయుడు అందరు అయిష్టంగా ఉండే ఉత్సాహం లేనటువంటి తరగతి గదిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ స్థితి నుంచి బయట పడేందుకు ఉపాధ్యాయుడు చేయవలసిన పని

(1) వేరొక విద్యాత్మక సలహాదారుడి సలహాను తీసుకోవడం

(2) నిరుత్సాహకరంగా యున్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించడం

(3) విద్యార్థులు తమ అభ్యాసాలను పూర్తి చేసేందుకు అవసరమైన సమయాన్ని తీసుకొనేటట్లు ప్రోత్సహించడం

(4) విద్యార్థులను ఉత్సాహపరిచే అవసరమైన ఎత్తుగడలను ఉపయోగించి అధ్యయనాన్ని ఒక సవాలుగా స్వీకరించే విధంగా చేయడం

**141.** భాషలు నేర్చుకొనేవారు ఆచరణ ద్వారానే నేర్చుకోవడం జరుగుతుంది. ఈ పరిశీలన ఈ క్రింది వాటిలో దేనికి సంబంధించినది

(1) తమ పాఠ్యాంశాలను బాగా అర్థం చేసుకొనేందుకు మాతృభాష వినియోగాన్ని ప్రోత్సహించడం

(2) నిర్దిష్ట వాచకాల నుంచి అమూర్త వాచకాల వైపు వెళ్ళడం

(3) విద్యార్థులు అనుకరించే లిఖిత మౌఖిక నమూనాలను ఉపాధ్యాయుడు అందించటం

(4) ఆచరణ ద్వారా నేర్చుకోవడం అవకాశాలు కల్పించడం తద్వారా అలవాటును స్థాపించడం

సూచనలు : ఈ క్రింద యివ్వబడిన అంశమును చదివి సరియైన సమాధానములను ఎన్నుకొనండి **(142 - 150)** :

సమాజాన్ని అధ్యయనం చేయడం సమాజ శాస్త్ర ధ్యేయం. సమాజం అంటే సామాజిక సంబంధాల అల్లిక. కాబట్టి, సామాజిక సంబంధాలను అధ్యయనం చేయడమే సమాజశాస్త్ర లక్ష్యం. సామాజిక సంబంధాలను కేంద్ర బిందువుగా తీసుకొని సమాజాన్ని మరే ఇతర సాంఘిక శాస్త్రం అధ్యయనం చేయడం లేదు. ఈ లోటును సమాజశాస్త్రం తీరుస్తున్నది. మరి, సమాజశాస్త్రం మొత్తం సమాజంపై దృష్టి కేంద్రీకరించి అధ్యయనం చేస్తుందంటున్నాం కాబట్టి సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని సమాజ శాస్త్రం పట్టించుకొంటుందా? ప్రతి సంఘటననూ ఈ శాస్త్రం పరిశీలించడానికి, ప్రయత్నిస్తుందా? అన్న ప్రశ్నలు ఇక్కడ జనిస్తాయి. ముమ్మాటికీ కాదు. సామాజిక సంబంధాలకు అవకాశం ఉన్న అంశాలను మాత్రమే సమాజశాస్త్రం అధ్యయనం చేస్తుంది.

సమాజంలో నిత్యం తారసిల్లే అనేక సంఘటనలతో సామాజిక సంబంధాలు నెలకొని ఉండాలన్న ఆంక్ష ఏదీ లేదు. అట్లాగే కొన్ని సంఘటనలలో బాహ్యంగా సామాజిక సంబంధాలు గోచరమవనప్పటికి అంతర్లీనంగా ఉండవచ్చు. అందుకే ఏ అంశాన్నయినా సమాజశాస్త్రం సామాజిక సులోచనాలతో వీక్షిస్తుంది (The focus of Sociology is on Socialness). ఉదాహరణకు ఒక రైలులో కొందరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. వారంతా అపరిచితులు. తమ గమ్యస్థానాలకు చేరేందుకు మాత్రమే రైలులో ప్రయాణిస్తున్నారు. వారి మధ్య మాటా మంచి లేకుండా గమ్యస్థానాలలో ఎవరికి వారు దిగపోతే అక్కడ సమాజ శాస్త్రం పరిశీలించాల్సిందేమి ఉండదు. ఇట్లా కాకుండా వీరు పరస్పరం సంభాషించుకొన్నప్పుడు ఉద్దీపన–ప్రతిస్పందనలతో అవగాహన ప్రక్రియ రూపొందినప్పుడు ఆ ప్రయాణంలో వారిలో కొందరి మధ్య సహకార ప్రక్రియ (Co-operation Process)కు బీజం పడినప్పుడు సామాజిక సంబంధాలు నెలకొన్నట్లు భావించవచ్చు. అట్లాంటి సామాజిక సంబంధాలనే సమాజశాస్త్రం అధ్యయనం చేస్తుంది.

ఇట్లాగే సమాజంలోని ఏ అంశాన్నైనా సామాజిక దృష్టితో వీక్షించి, పరిశీలించడం సమాజ శాస్త్ర ధ్యేయం. అయితే ఇక్కడ మరో సందేహం అంకురిస్తుంది. మతం, ప్రభుత్వం, కళారూపాలు ఏ సమాజాన్నైనా ప్రభావితం చేయడం అనివార్యం. మరి ఇట్లాంటి అత్యంత ప్రాధాన్యమున్న అంశాలను సమాజశాస్త్రం మరే విషయాలకు సంబంధించినవో లేదా రాజకీయాల కిందో జమకట్టి వాటిని స్పృశించదా? అన్న ప్రశ్న తల ఎత్తుతుంది. ఇక్కడ ఒక విషయం స్పష్టం చెయ్యాలి. మతం లేదా ప్రభుత్వం లేదా కళారూపాలు కానీయండి ఏ వ్యక్తీ ఒంటరిగా నిర్వర్తించ లేడు. అవి వ్యక్తుల మధ్య పరస్పర చర్యల ఫలితంగా (Inter actions) ఉత్పన్నమవుతున్నవే. అంటే వ్యక్తుల సామాజిక సంబంధాలు వీటికి ప్రాతిపదిక. కాబట్టి ఇవన్నీ కూడా సమాజ శాస్త్ర అధ్యయనాంశాలే. అయితే వీటిని సమాజ శాస్త్రం సామాజిక దృక్పథంతోనే పరిశీలిస్తుంది. మానవుల మధ్య సామాజిక సంబంధాల నియంత్రణకు ఇవి ఏవిధంగా తోడ్పడుతున్నాయి? లేదా ప్రభావితం చేస్తున్నాయన్న దృష్టితో మాత్రమే అధ్యయనం చేస్తుంది. ఇట్లా ఏ అంశాన్ని తీసుకున్నా దానిని సామాజిక దృష్టితో అధ్యయనం చేయడం సమాజశాస్త్ర విశిష్టత.

**142.** సమాజశాస్త్ర లక్ష్యం

(1) సమాజాన్ని చిత్రించడం

(2) సమాజాన్ని విమర్శించడం

(3) సమాజాన్ని చూడటం

(4) సామాజిక సంబంధాలను అధ్యయనం చేయడం

**143.** ఈ క్రింది వాటిలో సామాజిక శాస్త్రం ఒక అంశాన్ని మాత్రమే అధ్యయనం చేస్తుంది

(1) సమాజంలో సంబంధము లేని అంశములను పరిశీలించడం

(2) సామాజిక సంబంధాలకు అవకాశము యున్న అంశాలను పరిశీలించడం

(3) సమాజంలో ప్రతి అంశాన్ని పరిశీలించడం

(4) ప్రతి సంఘటనను పరిశీలించడం

144. ఏ అంశాలైన సామాజిక శాస్త్రం .......... పరిశీలిస్తుంది.

(1) సామాజిక సులోచనాలతో

(2) పరస్పరాధారిత అంశాలతో

(3) సాంకేతిక అంశాలతో

(4) వ్యక్తిగత అంశాలతో

145. ఈ క్రింది వాటిలో ఒకటి నిజం

(1) వ్యక్తుల బాధ్యతా రాహిత్యాన్ని సామాజిక శాస్త్రం ప్రశ్నిస్తుంది

(2) వ్యక్తుల సామాజిక సంబంధాలను సామాజిక శాస్త్రం అధ్యయనం చేస్తుంది

(3) వ్యక్తుల వ్యక్తిగత జీవితాన్ని సామాజిక శాస్త్రం విశ్లేషిస్తుంది

(4) స్త్రీ, పురుషుల సంబంధాలు సామాజిక శాస్త్రం చర్చిస్తుంది

146. వ్యక్తుల మధ్య ........... ప్రక్రియ సామాజిక సంబంధాలకు కారణం అవుతుంది

(1) సహకార

(2) ప్రతిస్పందన

(3) విచ్ఛేద

(4) ఉద్విజ్ఞ

147. వ్యక్తుల మధ్య యివి ఏర్పడినప్పుడు సామాజిక శాస్త్రం అధ్యయనం చేయటానికి ఏమి యుండదు?

(1) పరస్పర చర్యలు

(2) వైషమ్యాలు

(3) సామాజిక సంబంధాలు

(4) విద్వేషాలు

148. దీని ఫలితంగా వ్యక్తుల మధ్య అవగాహన ఏర్పడుతుంది

(1) చర్చల

(2) మోహమాటాల

(3) ఘర్షణల

(4) ఉద్దీపన, ప్రతిస్పందనల

149. కళల ఆవిర్భావానికి ప్రాతిపదిక

(1) సామాజిక పరిశీలన

(2) సమాజ విశ్లేషణ

(3) వ్యక్తిగత సామర్థ్యం

(4) సామాజిక సంబంధాలు

150. మతం, ప్రభుత్వం అనేవి దీని ఫలితం

(1) వ్యక్తుల పరస్పర సంబంధాలు

(2) వ్యక్తి అధ్యయనాల

(3) వ్యక్తి సామర్థ్యం

(4) వ్యక్తి విశిష్టతల

SPACE FOR ROUGH WORK

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ–2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నీలి లేదా నలుపు బాల్-పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

2. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

3. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

4. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

5. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

6. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

7. పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

8. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.

9. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

10. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

11. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితులలోనూ వేరు చేయకూడదు.

12. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :**

1. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with Blue/Black Ballpoint Pen on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
2. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
3. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
4. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
5. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the Examination Hall/Room.
6. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
7. No candidate, without special permission of the Superintendent or Invigilator, should leave his/her seat.
8. The candidates should not leave the Examination Hall without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet, a second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case.
9. Use of Electronic/Manual Calculator is prohibited.
10. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
11. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
12. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Room/Hall. *The candidates are allowed to take away this Test Booklet with them.***

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर-पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह नीले/काले बॉलपॉइंट पेन से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
2. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर-पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
3. परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
4. परीक्षा पुस्तिका/उत्तर-पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाजिरी-पत्र में लिखें।
5. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-कार्ड के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
6. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-कार्ड दिखाएँ।
7. अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
8. कार्यरत निरीक्षक को अपना उत्तर-पत्र दिए बिना एवं हाजिरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाजिरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर-पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा।
9. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
10. परीक्षा हॉल में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा।
11. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर-पत्र का कोई भाग अलग न करें।
12. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी कक्ष/हॉल छोड़ने से पूर्व उत्तर-पत्र निरीक्षक को अवश्य सौंप दें। *परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***